శుక్రవారం, తెలంగాణ
13 ఫిబ్రవరి 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## సీతారామపురం హైస్కూల్‌లో సరస్వతి, వనజీవరామయ్య విగ్రహాల ఆవిష్కరణ



**అశ్వాపురం, ఫిబ్రవరి 12 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం సీతారామపురం గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపనతో పాటు వనజీవరామయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపకులు, ఆర్టీసీ కండక్టర్ చెరుకుపల్లి ఉపేందర్ తన తండ్రి చెరుకుపల్లి సంగయ్య (లేట్) తల్లి మహాలక్ష్మి జ్ఞాపకార్థంగా ఈ విగ్రహాలను ఏర్పాటు చేశారు. సరస్వతి దేవి విగ్రహాన్ని ఆరిఫా అండ్ రోషిని వృద్ధాశ్రమ స్థాపకురాలు షహనాజ్ బేగం చేతుల మీదుగా ప్రతిష్ఠించారు. కులమతాలకు అతీతంగా సేవలందిస్తున్న షహనాజ్ బేగం చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టాపన జరగడం ఆనందంగా ఉందని ఉపేందర్ తెలిపారు. విద్యార్థులందరికీ సరస్వతి కటాక్షం కలగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా వనజీవరామయ్య విగ్రహాన్ని శ్రీ మొల్ల స్వచ్ఛంద సంస్థ గౌరవాధ్యక్షులు గురజాల శ్రీనివాస ప్రజాపతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. సమాజం మరియు ప్రకృతి పట్ల గౌరవాన్ని తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉపేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వీరస్వామి, జడ్పీ హెచ్‌ఎం రాయ మేరీ, వనజీవరామయ్య సతీమణి జానకమ్మ, బీరం సుధాకర్, గంగాధర్, వీరయ్య, లక్ష్మణ్, వీరభోగ వసంతరాయులు, యాలాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ తంబిశెట్టి సాంబశివరావు, గాయని జ్యోతి, అనిత, ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

14న నేలకొండపల్లి భక్త రామదాసు

## ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం..!

హాజరుకానున్న రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.
క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబురి దయాకర్ రెడ్డి





**పాలేరు ఫిబ్రవరి 12( నినాదం):** నేలకొండపల్లి మండలకేంద్రంలో జరగనున్న భక్తరామదాసు ప్రెస్ క్లబ్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్థానిక పాత్రికేయుల కల సాకారం అవుతూ, మండలంలో మీడియా కార్యకలాపాలకు ఒక కేంద్ర బిందువుగా నిలిచే ఈ కార్యాలయాన్ని శనివారం ఘనంగా ప్రారంభించనున్నారని భక్త రామదాసు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లుట్ల సైదులు కార్యదర్శి దుడ్డేల సంజయ్ ఉపాధ్యక్షులు పంబ సూరి, కోశాధికారి తుటిపల్లి వీరభద్రం సహాయ కారదర్శి చిర్రా ముక్కంటి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర రేవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరవుతుండటం విశేషంగా నిలుస్తోంది. ఆయన చేతుల మీదుగా ప్రెస్ క్లబ్ కార్యాలయ ప్రారంభం జరగనుండగా, జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, సహచర పాత్రికేయులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని.ద మండలంలో జర్నలిస్టుల ఐక్యత, సామాజిక బాధ్యత, ప్రజా సమస్యలపై చైతన్యం పెంపొందించేందుకు ఈ ప్రెస్ క్లబ్ వేదికగా నిలవనుందని. స్థానిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, ప్రజా స్వరం వినిపించడంలో ఇది కీలక పాత్ర పోషించనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ నేపథ్యంలో మండలంలోని పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, యువత, అభిమానులు, ప్రజలందరూ భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు ప్రెస్ క్లబ్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## మణుగూరులో విజయవంతమైన సార్వత్రిక సమ్మె

సింగరేణి, ఆర్టీసీలో సమ్మె ప్రభావం ప్రభుత్వ ఆదానికి భారీ నష్టం






**మణుగూరు ఫిబ్రవరి 12 (నినాదం):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా గురువారం దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరగగా, గురువారం మణుగూరులో సమ్మె విజయవంతమైంది. మణుగూరు లో ఉన్న సింగరేణి కాలరీస్ లో ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎన్టీయూసీ, టీబీజీకేఎస్, యూనియన్లు అనుబంధంగా పనిచేసే కార్మికులంతా సమ్మెలో సంపూర్ణంగా పాల్గొన్నారు. దీంతో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. కార్మికులంతా విధులను బహిష్కరించి రోడ్లపై కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ బ్యానర్లు చేత భూమిని నిరసన వ్యక్తం చేశారు. ఆర్టీసీలో సమ్మె ప్రభావం పాక్షికంగా కనిపించింది. ఆర్టీసీలో పర్మినెంట్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొనగా కాంట్రాక్టు కార్మికులంతా విధులను యధావిధిగా కొనసాగించారు. దీంతో సార్వత్రిక సమ్మె ప్రభావము ఆర్టీసీలో నామమాత్రంగా కనిపించింది. రోజువారి తిరిగే ఆర్టీసీ బస్సులు నాన్స్ ప్రకారం యధావిధిగా తిరగడంతో ఆర్టీసీలో సమ్మె ప్రభావం పాక్షికంగా కనిపించింది. సింగరేణి కాలరీస్ లో యాజమాన్యం కార్మికులు సమ్మెలో పాల్గొనకుండా ఉండేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమవుటంతో సింగరేణిలో సంపూర్ణంగా సమ్మెప్రభావం కనిపించింది. అన్ని కార్మిక సంఘాలు విధులను బహిష్కరించడంతో సింగరేణి అధికారులు కూడా చేతులెత్తేయడంతో ఉత్పత్తికి తీవ్రతం అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక వ్యతిరేక విధానాలకు కేంద్ర ప్రభుత్వం



నాలుగు కోడ్స్ ను తీసుకొని రావడం, కార్మికులపై తీవ్ర ప్రభావం చూపుతుందని వారు పేర్కొన్నారు. అలాగే ఎల్ఐసి లో విదేశీ పెట్టుబడులు 100% ఆహ్వానించడం కార్మికులకు కర్షకులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్ లో మొదటి షిఫ్ట్‌లో 100% సమ్మెవిజయవంతమైందని వారు పేర్కొన్నారు. కార్మిక చట్టాల జోలికి రావద్దని వస్తే మోడీ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని కార్మిక నేతలు తీవ్రంగా ఆక్షేపించారు. ప్రాణాలు త్యాగం చేసి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం తుంగలో తగ్గుతుందని ఈ విధానాన్ని వెంటనే విడనాడాలని కార్మిక నాయకులు దుయ్యబట్టారు. ఎందరో కార్మికుల ప్రాణ త్యాగాలు చేసి ఎనిమిది గంటలు పని దినాలను విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తుంగ లోకితొక్కి, దుర్మార్గమైన నాలుగు కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని వారుఈ సందర్భంగా పేర్కొన్నారు. కోడ్కు వ్యతిరేకంగా జెండాలు వేరైనా కండువాలువేరైనా కార్మిక సంఘాలు జేఏసీగా ఏర్పడి సమ్మె చేస్తున్నట్లు కార్మిక నాయకులు పేర్కొన్నారు. ఇది కేవలం కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక మాత్రమేనని ఇప్పటికైనా తన విధానాలను వెనక్కి తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్లు ఎన్నడూ లేని విధంగా సమ్మెకు మద్దతు ఇచ్చి ఉత్పత్తి నీ స్తంభింప చేశారు అని వారు పేర్కొన్నారు. అనంతరం కార్మిక సంఘాలు మణుగూరులో పట్టణంలో పురవీధుల్లో జెండాలతో ప్రదర్శన నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ అధ్యక్షులు రాంగోపాల్ ఐఎన్టీయూసీ నాయకులు కృష్ణంరాజు, వీరికి మద్దతుగా సిపిఐ , సిపిఎం,రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించి పురవీధుల్లో నిరసన వ్యక్తం చేస్తూ ఎక్కడికి అక్కడ బందును విజయవంతం చేశారు. బంధు సందర్భంగా మణుగూరులో పోలీసులు స్థానిక డిఎస్పి రవీంద్రారెడ్డి, సిఐ నాగబాబు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బంధు సందర్భంగా మణుగూరులో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండాబంధు ప్రశాంతంగా ముగిసింది.

ఉచిత ఎలక్ట్రిక్ బైక్ మెకానిక్ శిక్షణ,

## ఉద్యోగ అవకాశాలు

ముల్కనూరు ఎస్ ఆర్ కే లో జాబ్ మేళా, అర్హులైన యువత నమోదు చేసుకోవాలి

**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 12 (నినాదం);** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ముందుకొచ్చిందని హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు. భీమదేవరపల్లి మండలానికి చెందిన అభ్యర్థులకు వరంగల్‌లో 52 రోజులపాటు ఉచిత ఎలక్ట్రిక్ బైక్ మెకానిక్ (ఎలక్ట్రిక్ బైక్, పెట్రోల్ బీఎస్–6) శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన చెప్పారు. శిక్షణ పూర్తైన తర్వాత అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌డీసీ) సర్టిఫికెట్ కూడా అందజేస్తామని తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత హాస్టల్ వసతి మరియు భోజన సదుపాయం కల్పిస్తామని పేర్కొన్నారు. ఐటీఐ, డిగ్రీ, డిప్లొమా, వొకేషనల్ కోర్సులు పూర్తిచేసి 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యార్హతల జిరాక్స్ పత్రాలతో ముల్కనూరులోని ఎస్ఆర్‌కే స్కూల్‌లో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9676235640, 9014697041 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు, సొసైటీ అధికారులకు అవగాహన



**ఆర్మూర్, ఫిబ్రవరి 12 ( నినాదం)** :బాల్కొండ నియోజకవర్గ ఏరుగట్ల మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో గల వ్యవసాయ సహకార సంఘం ఫంక్షన్ హాల్ లో గురువారం ఆయా గ్రామాల రైతులకు, సొసైటీ అధికారులకు, ఎయిర్ గట్ల మండల వ్యవసాయ అధికారి సేరి వైష్ణవ్ యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై, ఉపయోగాలపై అవగాహన సదస్సులో సొసైటీ పరిధిలోని రైతులకు, సొసైటీ అధికారులకు అవగాహన కల్పించారు. రైతుల రైతులందరికీ కావలసిన యూరియాను, ఫెర్టీ లైజర్ బుకింగ్ యాప్ ద్వారా నే రైతులు తమకు కావలసిన యూరియాను బుక్ చేసుకొని, సమీప డీలర్ వద్ద యూరియా కొనుగోలు చేసుకోవాలని, ఈ యాప్ ద్వారా రైతులకు యూరియా అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. రైతులు అధిక మోతాదు యూరియా వాడవద్దని, మోతాదు తగ్గించుకుంటే రైతులకు, భూసారం పెరుగుతుందని, దిగుబడి పెరుగుతుందని వ్యవసాయ అధికారి వైష్ణవ్ ఆహ్వాన సదస్సులో క్షుణంగా వివరించారు. ప్రతి రైతు యాప్ ను తమ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకుని ఈ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకోవాలని, రైతులకు ఏమైనా సందేహాలు, సమస్యలు ఉంటే తమ వ్యవసాయ విస్తీర్ణ అధికారుల, తమ దృష్టికి సైతం తీసు తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ అవగాహన సదస్సులో దోంచందా గ్రామ సర్పంచ్, తాళ్ల రాంపూర్ మాజీ సొసైటీ చైర్మన్ పెద్ద కాపుల శ్రీనివాస్ రెడ్డి, తాళ్ల రాంపూర్ గ్రామ ఉపసర్పంచ్ చాట్లా జనార్ధన్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మనీషా, సాయి సచిన్, సీ.ఈ.ఓ. గణేష్, సొసైటీ సిబ్బంది, సొసైటీ అధికారులు, తాళ్లరాంపూర్ సొసైటీ పరిధిలోగల ఆయా గ్రామాల రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేకపూజలు అన్నదానాలు





అలకొండ పురి రమ్య నగై: నవబి రావృతా !
తత్రేషా తు మహాదేవి పెద్దమ్మ ప్రతిష్ఠితా!!
తొమ్మిది ఏతైనా నల్ల రాల్ల కొండల చేత
చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ,వల్లకొండ,
ఏబాల్కొండ అనే గ్రామంలో మహా శక్తి అయిన
పెద్దమ్మ తల్లి
దేవత పూర్వములోనే ప్రతిష్టించ బడినది.

**ఆర్మూర్, ఫిబ్రవరి12(నినాదం):** నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని పెద్దమ్మ తల్లి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా గురు వారం రోజున భక్తులు వేలాదిగా తరలివచ్చి వేద పండితులతో జరిగిన యజ్ఞోమాలలో, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 6:00 అమ్మవారికి అభిషేకం తో పాటు,గణపతి పూజ, నవగ్రహ, కలిశపూజ, చండి హోమం జోర్దార్ గ కొన సాగాయని,చండి హోమంలో ప్రముఖ పండితులైన నిమ్మ గడ్డ సందీప్ శర్మ. దీక్షిత్ శర్మ. కీర్తి రాఘవ శర్మ. అభిషేక్ శర్మ పాల్గొన్నారు.స్థానిక ముదిరాజ్ కులం నేతృత్వంలో అన్నదానని విజయవంతంగ నిర్వ హించారు.అలాగే ఈ రోజు జరిగిన పూజ కార్యక్రమంలో నిజామాబాదు, నిర్మల్, ప్రాంతాల భక్తులు మరియు మహిళా మణులు హాజరై అమ్మవారికి ఓడి బియాలు, పసుపు, కుంకు మలు సమ ర్పించుకుంన్నారు.



" ఓం నమో శ్రీ పెద్దమ్మ దేవియై నమః. " ఆ ఆదిశక్తి అనుగ్రహంతో బాల్కొండ లోని ముదిరాజ్ కుటుంబాలకు బాల్కొండ లోని శ్రీ నిమిషంభ దేవి ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావు కృతజ్ఞ తలు తెలిపారు.

**. . . కనపడటం లేదు**

నేడు కలియిగా ప్రభావంతో శక్తి స్వరూపమైన స్త్రీలు హిందూ సంప్రదాయాలతో కనపడటం లేదు,పూర్వం రోజుల్లో మన నారి మణులు నుదుటన గుండ్రటి ఆకారంలో కుంకుమ బొట్టు, కల్లకు కాటిక, తలలో పూలు, అంద మైన వాలు జడ, చేతులకు గాజులు,ఒళ్ళు నిండా చీర,చేతినిండా జాకెట్,కాళ్లకు మట్టెలు, ఉండేదని,నేటి స్త్రీలు నుదుటిన కని... కనిపించని చిన్న టికిల్ బొట్టు, పెదవులకు లిఫ్టిక్,తల విర బూసిన వెంట్రుకలు, ఒళ్ళు కనిపించే విధంగా రెడీ మేడ్ వస్త్రాలను ధరించి బాల్కొండ లోని ఆలయాల్లోకి వస్తే ఆలయంలోకి ప్రవేశం కల్పించ వద్దని శ్రీ నర్సింగ్ రావు ముదిరాజ్ కులం వారికి విజ్ఞప్తి చేసారు.

**. . . ఈ క్షేత్రానికి ఏలా చేరుకోవాలి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండలో కొలువై ఉన్న పెద్దమ్మ తల్లి దేవాలయం బాల్కొండ ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జి ప్రారంభంలో ఉందని, హైదరాబాద్ పట్టణానికి 200 కిలోమీటర్ దూరంలో హైదరా బాద్ ఇ– నాగపూర్ జాతీయ రహదారి పై బాల్కొండ ఉంది. అతి సమీ పంలో ఆసియ ఖండం లో నే వెడల్పు అయినా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ 8 కి.మీ.దూరంలో కలదు.పవిత్ర శక్తి స్వరూపిణి అయిన పెద్దమ్మ తల్లి అమ్మ వారిని దర్శించుకుని, అమ్మవారి కృప పాత్రులు కావాలని కోరుకున్నారు.

గల్ఫ్ లో మృతి చెందిన కుటుంబానికి

## పరిహారం అందించి ఆదుకుంటా..

బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లడి



ఆర్మూర్, ఫిబ్రవరి 12( నినాదం): నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలో గల్ఫ్ ( బెహరాన్ ) లో దురదృష్టవశాత్తు మృతి చెందిన సుంకేట్ గ్రామవాసి విలాసాగర్ భాస్కర్ కుటుంబానికి 5 లక్షల పరిహారం అందించి ఆదుకుంటానని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి హామీని ఇచ్చారు. గురువారం రోజున మోర్తాడ్ మండలంలోని గ్రామానికి చెందిన విలాసాగర్ భాస్కర్ గల్ఫ్ లో మృతి చెందిన కుటుంబ సభ్యులను సందర్శించి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. గల్ఫ్ లో మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల పరిహారాన్ని గల్ఫ్ మృతి చెందిన కుటుంబ సభ్యులకు అందించి అన్ని విధాలుగా ఆదుకుంటానని ఆయన అన్నారు. అధైర్య పడవద్దని మృతిని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ పరమార్శ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాకులూర్ వనజ నరస గౌడ్, ఉపసర్పంచ్ ఆకుల రాజేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.సీ. గంగాధర్, ఎస్టీ మండల కాంగ్రెస్ నాయకులు సుధీర్ నాయక్, పలువురు కాంగ్రెస్ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

కూచిపూడి శివారులో

## రోడ్డు ప్రమాదం



కోదాడ, ఫిబ్రవరి 12 (నినాదం): కోదాడ మండలం కూచిపూడి గ్రామ శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. గ్రామానికి చెందిన విడుదల మణికంత (26) జగ్గయ్యపేట మండలం అన్నారం గ్రామంలో జరిగిన బర్త్‌డే వేడుకకు వెళ్లి తిరిగి వస్తుండగా, వెనుక నుంచి వేగంగా వచ్చిన మరో ద్విచక్ర వాహనం అతని బైక్‌ను ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావంతో రోడ్డుపై పడిన మణికంత తలకు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు సమాచారం అందించడంతో పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మణికంత రెడ్లకుంటలోని పెట్రోల్ బంక్‌లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. చిన్నప్పటి నుంచి పెంచిన పెదనాన్న వనమాల సోమయ్య కన్నీటి పర్యంతమయ్యాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపారు.

## శివరాత్రి ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి ఆహ్వానం



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 12 (నినాదం):?** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముత్తారం గ్రామంలో ఉన్న శ్రీ త్రికుటేశ్వర ఆలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, ముల్కనూర్ సహకార సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డిని ఆలయ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాతర కమిటీ సభ్యులు ఆయనను కలసి ఆహ్వాన పత్రిక అందజేసి, ఉత్సవాల ఏర్పాట్లు మరియు కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, శివపార్వతుల కళ్యాణం, అన్నప్రసాద వితరణతో పాటు భక్తులకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. .ఈ కార్యక్రమంలో ఊరడి జైపాల్ రెడ్డి, కాశిరెడ్డి ఆదిరెడ్డి, మ్యాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం
13 ఫిబ్రవరి
2026


# మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు విడనాడాలి

**సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు,**
**రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి**
**నర్సింహ్మారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మల్లేష్**




**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 12 నినాదం :** రాజేంద్రనగర్, గండిపేట మండలం నార్సింగిలో ఒక్కరోజు సమ్మె కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాలు నర్సింగ్ రావు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడి ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆయన ఆరోపించారు 39 కార్మిక చట్టాలను 4 కోడ్లు విభజించి బలవంతంగా అమలుపరుస్తున్న పరిస్థితి ఉందని ఈ కోడ్ల మూలంగా కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా పోయిందని ఆ మూలంగా యావత్ కార్మిక వర్గానికి నష్టం కలగడంతో పాటు ఇది యజమాన్యాలకు అనుకూలంగా ఉందని ఆయన అన్నారు. మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి వి బి జి రాంజీగా బలవంతంగా అమల్లోకి తీసుకు వచ్చిందని ఆయన దుయ్యబట్టారు ఇంతకుముందు ఉపాధి పథకానికి 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే భరించే రాష్ట్ర ప్రభుత్వం 10% కానీ 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వమని కొత్త నిబంధనలు తీసుకువచ్చి రెండుపూటల మస్టర్లు అని అట్టడుగు పేదలు పనిచేసుకుంటున్న పథకానికి ఇన్ని రూల్స్ పెట్టడమేమిటి అని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు ఈసమావేశంలో మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో విదేశీ విత్తన ఒప్పందం చేసుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు విదేశీ విత్తనాలు మక్కా సోయాబీన్ గోధుమలు తదితర అనేక విత్తనాలు మన దేశంలో సాగు చేయాలని ఈ ఒప్పందం చేసుకున్నారు దేశీయ విత్తన కమిటీలు ఎటు పోవాలి మనదేశంలో ఉన్న రైతులు ఎటు పోవాలి కాలంలో ఈ విత్తన ఒప్పంద మూలంగా రైతుల మెడకు ఉరితాడు తప్పదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులకు కనీస వేతనం లేదు పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ ఎనిమిది గంటల పని దినం కనీస వేతనం 26,000 కల్పించాలన్నారు. ఈ సమ్మెతోనే కాదు భవిష్యత్తులో అనేక రకమైన పోరాటాలు కేంద్ర ప్రభుత్వంపై చేయాల్సి వస్తుందని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జె ఆనంద్ గౌడ్, కన్నెగారి లక్ష్మి మండల సహాయ కార్యదర్శి, విజయ ఆనంద్ గౌడ్, కార్యాలయ కార్యదర్శి జి సత్యం, మండల కౌన్సిల్ సభ్యులు సదానంద గౌడ్, సయ్యద్ కాజా, పాండు, సలీం, సాబీర్, హుస్సేన్, జ్యోతి, వాణి, పుష్ప, ఊర్మిళ, బుజ్జి, శారద, పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను.. వెంటనే రద్దు చేయాలి

**సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి**
**జిల్లా కార్యవర్గ సభ్యులు టి.శంకర్**




**జవహర్ నగర్, ఫిబ్రవరి12(నినాదం):** దేశవ్యాప్తంగా అమలవు తున్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు కర్షకులకు ఒప్పంద కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీటీసీ టి. శంకర్ పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి దర్శనం యాదగిరి ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన సార్వత్రిక సమ్మె సందర్భంగా గురువారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ లో ఏఐటియుసి సిఐటియు సంఘాలు సమ్మెలో పాల్గొని నిరసన తెలిపాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి శంకర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అక్రమంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనను ఇవ్వాలని కార్మికులకు ఎనిమిది గంటల పని దినాలను కొనసాగించాలని, తెలిపారు. దేశంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 25000 ఇవ్వాలని కంపెనీలే పనిచేసే కార్మికులకు ఎనిమిది గంటల పని దినాలను కొనసాగించాలని, తెలిపారు. గురువారం తలపెట్టిన సార్వత్రిక సమ్మె దేశవ్యాప్తంగా విజయవంతమైనందుకు ఈ సమ్మెలో పాల్గొన్న కార్మికులకు సబ్బండ వర్గాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేష్ సిఐటియు నాయకులు శ్రీమన్నారాయణ ఏఐటీయూసీ నాయకులు అంబాల ఎల్లయ్య గిరిజన సమాఖ్య నాయకురాలు శ్యామలత ప్రధాన కార్యదర్శి వి స్వరూప కొండ సత్యం సాగర్, సిహెచ్ ఎల్లయ్య శ్యాం దాస్ కోదాసు జయమ్మ మల్లిక నగేష్ సతీష్ శ్రీను నర్సింగ్ అశోక్ తదితరు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జవహర్‌నగర్లో కదం తొక్కిన కార్మిక సంఘాలు

**స్వచ్ఛందంగా సమ్మెలో.. సంఘటితంగా పోరాటం**
**ఉద్యమంలా సార్వత్రిక సమ్మె**




**జవహర్ నగర్, ఫిబ్రవరి 12 (నినాదం):**
సార్వత్రిక సమ్మెలో ప్రజా సంఘాలు, కార్మిక వర్గాలు స్వచ్ఛందంగా... పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి నిరసన సెగ చూపించారు. గురువారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ ప్రధాన రహదారి మీదుగా మొదలైన ప్రదర్శన..... కోళ్ల ఫారం బస్టాండ్ మీదుగా తిరిగి డాక్టర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహాల ప్రాంగణం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 గంటల పని దినాలను అమలు చేయాలని, ప్రభుత్వరంగ పరిశ్రమలను పరిరక్షించాలని, కనీస వేతనాలను అమలు చేయాలని కార్పొరేట్ విధానాలను విడనాడాలని కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించాలని తెలిపారు. ఆకలి, దారిద్రం, నిరుద్యోగం, లాంటి సమస్యలతో దేశ ప్రజలు తల్లడిల్లుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్త సమ్మెను పురస్కరించుకొని గురువారం ప్రజా సంఘాలు కార్మిక వర్గాలు జండాలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్టు జాతీయ కన్వీనర్ షేక్షావలి మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక చట్టాలతో కార్మిక వర్గానికి తీరని లోటు జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాలను సవరించి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ టి యు, సిపిఐ, సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు శివన్నారాయణ, శివ బాబు, వై. మల్లేష్, రాము, పెరక సునీత, జయసుధ, ఎస్.కె మీరా, చేన్నాపురం యాదయ్య, బూడిద వెంకటేష్, కొయ్యడ వెంకటేష్, డి నాగేష్, బాలు, రాణి, ఫాతిమా, బాలమణి, పద్మ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి

**ప్రభుత్వ హాస్పిటల్ లో సార్వత్రిక సమ్మె జయప్రదం**
**హాస్పిటల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్**

**కరీంనగర్, ఫిబ్రవరి 12(నినాదం) :** ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పటల్ కార్మికులు మంచిర్యాల చౌరస్తా నుండి కోర్టు వరకు ర్యాలీ నిర్వహించి హాస్పటల్ వద్ద ధర్నా చేయడం జరిగింది. అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ, బిజెపి ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై టియుసిసి ట్రేడ్ యూనియన్ కో-ఆర్డినేషన్ సెంటర్ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికుల ఒక్క నెల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ హాస్పటల్ ఏజెన్సీల ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి. కనీస వేతనం రూ.26,000/-లుగా నిర్ణయించాలి. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి. వి.బి.జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విత్తన చట్టాన్ని రద్దు చేయాలి. విద్యుత్ (సవరణ) బిల్లు - 2025 ను రద్దు చేయాలి. ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం ఎఫ్ఐని రద్దు చేయాలి. ప్రభుత్వరంగ సంస్థలను, పరిశ్రమలను ప్రైవేటీకరించరాదని అన్నారు. ఎం.వి.యాక్ట్ - 2019 సవరించాలని తదితర డిమాండ్స్ తో సమ్మెలో పాల్గొంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రంలో యూనియన్ అధ్యక్షులు పి అరుణ్, కార్యదర్శి కళావతి, నాయకులు రాజు, స్వరూప, రాజయ్య, శేఖర్, సంపత్, రమేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నా




# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తొలగించాలి




**కొల్చారం ఫిబ్రవరి 12 (నినాదం) :** కేంద్ర కార్మిక సంఘాలు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ,సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుమేరకు మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రం లో తహసీల్దార్ కార్యాలయం వద్ద సభ జరుపుకొని మహా ర్యాలీ గా వెళ్ళి రాస్తారోకో చేసి నిరసన సభ జరిగింది. జిల్లా కోశాధికారి కే నర్సమ్మ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అత్యంత ప్రమాదకరమైన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు తెచ్చి కార్మిక వర్గంపై యుద్ధం చేస్తుందని, మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని దివాలా తీయించడానికి, కార్మికులను కట్టు బానిసలుగా మార్చడానికి, ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరించడానికి, బ్యాంకులను కుదించడం, ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ బహుళ జాతి కంపెనీలను ఆహ్వానించి దేశ సంపాదన మొత్తం విదేశాలకు కట్టబెట్టడానికి, ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాడని, ఎనిమిది గంటల పనిని పెంచడం, కనీస వేతనాలు లేకుండా యాజమాన్యాలు మోసం చేయడానికి, సంఘం పెట్టుకునే హక్కులు ,పోరాడే హక్కులు ,భేరసారాల హక్కులు హరిస్తున్నాడని, బ్రిటిష్ వాడిచ్చిన సమ్మె హక్కు, సంగం పెట్టుకునే హక్కును కూడా కాలరాయడాన్ని, ఉద్యోగ కార్మిక వర్గం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ సమ్మె దేశభక్తి పూరితమైన సమ్మె అని కొనియాడారు. ఈ సమ్మెలో 35 కోట్ల మంది కష్టజీవులు పాల్గొన్నారని, జిల్లాలో పలు పరిశ్రమలు బ్యాంకులు షాపింగ్ మాల్లు ఇతర వాణిజ్య సంస్థలు మూతపడ్డాయని సుమారు 50 కోట్ల రూపాయలు నష్టపోయారని, పెట్టుబడుదారులకు, కార్పొరేట్లకు ,విదేశీ బహుళ జాతి కంపెనీలకు లాభాలు చేకూర్చడమే ధ్యేయంగా లేబర్ కోడ్లు తెచ్చాడని, మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా 14 గంటలు పని బిజెపి పాలిత రాష్ట్రాల్లో తెచ్చాడని, సంఘం లేకుండా చేయడము, పోరాడే హక్కులు నిర్వీర్య పరచడము ,పీఎఫ్, ఈఎస్ఐ ,బోనసు, గ్రాటిటీ ,పెన్షన్లపై దాడి చేయడము అత్యంత దుర్మార్గం అన్నారు. 18000 వేలు వేతనం పొందే వారిని కార్మికుడుగా గుర్తించకుండా, సూపర్వైజర్ గా అర్థం మార్చాడని, దీనిని తీవ్రంగా ఖండించారు. ఇన్సూరెన్స్ రంగశీ ల్లో ,బ్యాంకు రశీగశీ ల్లో ప్రైవేటు బ్యాంకులు, ప్రైవేట్ భీమా కంపెనీలను విస్తృతంగా ప్రవేశపెట్టాడని, మరోవైపున ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరిస్తూ నిర్వీర్య పరుస్తున్నారని, ఎల్ఐసి ,పోస్టల్ టెలికం ,రైల్వే విద్యుత్తు, బొగ్గు చబురు, విమానయానం తదితర వాటిల్లో ప్రైవేటీకరణ ప్రోత్సహిస్తున్నదని వారు తీవ్రంగా మోడీ గవర్నమెంట్ ను విమర్శించారు .మోడీ గో బ్యాక్ ,బిజెపి డౌన్ డౌన్ ,బిజెపి పాలసీలు వెనక్కి తీసుకోవాలనీ, లేబర్ కోట్లు రద్దు చేయాలని విబిజి రాంజీ చట్టాన్ని ప్రసాదించాలని విత్తన సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, హెల్పేర్లు, ఆశ నాయకులు కార్మికులు గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో సార్వత్రిక సమ్మె విజయవంతం

**కార్మికులను బానిసలుగా చేసే, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**
**సీపీఎం జిల్లా నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కోమటి రవి**




**మల్కాజిగిరి, ఫిబ్రవరి 12 (నినాదం) :** కేంద్రలోని బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, 4లేబర్ కొడ్లను రద్దు చేయాలని గురువారం ఫిబ్రవరి 12 వ తేదీ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మల్కాజిగిరి లోని సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమ్మె కు మద్దత్తు ఇస్తూ ఆనంద్ బాగ్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి మల్కాజిగిరి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, నిరసన తెలియజేస్తూ విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కోమటి రవి మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను మార్చి, కార్మికులను బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర్యానికి ముందునుండి కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులకు ఎటువంటి హక్కులు లేకుండా చేసింది అని అన్నారు. 8 గంటల పనిదినాన్ని కూడా మార్చి 12 గంటలకు మార్చేందుకు అవకాశం కల్పించిందని, గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని తీసివేసి గ్రామాల్లో ని వ్యవసాయ కార్మికుల కు ఉపాధి లేకుండా చేసిందని, విద్యుత్తు సవరణ బిల్లు 2025 తో విద్యుత్తు బిల్లులు భారీగా పెంచబోతుందన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి నారాయణరెడ్డి మాట్లాడుతూ బిజేపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ నెరవేర్చలేదని, నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, స్విస్ బ్యాంక్ లోనుండి నల్లధనం తీసుకొచ్చి ఒక్కొక్కరి ఖాతాలో 15 లక్షలు జమచేస్తామన్నారు. ఇవేమీ చేయకపోగా ఉన్నవి పీకేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఎం మల్కాజిగిరి మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్, సీపీఐ జిల్లా నాయకులు యాదయ్య, నాగరాజు, కాంగ్రెస్ నాయకులు నవీన్ గౌడ్, టీడీపీ నాయకులు ఒగ్గు చంద్ర శేఖర్, గోపి, బహుజన సమాజ పార్టీ నాయకులు గౌతమ్, టాప్రా తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నారాయణ రెడ్డి, టాప్రా కన్వీనర్ విజయ్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, బిసిడబ్ల్యు నాయకులు యాదగిరి, రాజేష్, రాకేశ్, నారాయణ, చిట్టిబాయ్, రాజి నాయక్, అధిక సంఖ్య లో 200 మంది కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్మెట్ట గ్రామంలో సిసి కెమెరాలు ప్రారంభం

**సిద్దిపేట, ఫిబ్రవరి 12 (నినాదం):**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామంలో ప్రధాన రహదారులలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ప్రారంభించారు సర్పంచ్ శనిగరం స్వాతి బాబు తెలిపారు. ఈ కార్యక్రమం ఉప సర్పంచ్ విక్రమ్, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**11 కేంద్ర కార్మిక సంఘాల పిలుపు**



**అల్వాల్, ఫిబ్రవరి12 (నినాదం) :** కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్త తలపెట్టిన సమ్మెను ఏఐటీయూసీ ,ఐ ఎన్ టి యు సి కార్మికుల సంఘాల పిలుపు మేరకు మల్కాజ్గిరి కార్పొరేషన్ సర్కిల్ 2 దగ్గర సమ్మెను కొనసాగించారు. మొదటగా కార్మికులు ఊరేగింపుగా సర్కిల్ కార్యాలయం నుండి ఈ సేవ వరకు ఊరేగింపుగా బయలుదేరారు. నాయకులు కే రవిచంద్రన్, చంద్రశేఖర్ మాట్లాడుతూ కనీస వేతనం చట్టం అమలు పరచాలని కార్మిక ప్రజా వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయల వరకు ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ,పిఎఫ్ ఈ ఎస్ ఐ మొదలగు బెనిఫిట్స్ కార్మికుల కు ఇవ్వాలని ,కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునర్ధించాలని డిమాండ్ చేశారు .కార్మికులకు చెందాల్సిన సదుపాయాలపై పోరాటానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటామనివారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఐటియుసి నాయకులు మహేందర్, కౌసర్ ,శ్రీనివాస్, మహేందర్ ,నరేందర్, శేఖర్, తిరుపతి, బాబు, వెంకటేష్ ,ఎం సాయి కుమార్ ,మురళి, మరియు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# అక్షర కౌముది సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

**సమాజ సేవయే పరమావధిలి. తులసి విజయ లక్ష్మీ**

**అల్వాల్, ఫిబ్రవరి 12 (నినాదం) :** సమాజ సేవలో నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకొని నిరంతరం అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాదరణ పొందిన సంస్థ అక్షర కౌముది సేవా సంస్థ అని సంస్థ అధ్యక్షురాలు తులసి విజయ లక్ష్మీ అన్నారు. గురువారం అక్షర కౌముది సామాజిక సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ పక్షాన ఈస్ట్ ఆనంద్ బాగ్ లో నిరుపేద కుటుంబాలు వారికి నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని సంస్థ సభ్యులు దాతల సహకారంతో ఘనంగా నిర్వహించమని అధ్యక్షురాలు తెలిపారు, ఈ సందర్భంగా అక్షర కౌముది సంస్థ అధ్యక్షురాలు మాట్లాడుతూ గత 6 సంవత్సరాల నుంచి సంస్థ వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సేవ లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఆనందదాయకంగా ఉందని అన్నారు, సంస్థ సాహిత్య , సాంస్కృతిక రంగంలో రాణిస్తూ బాల సాహిత్యం ను ప్రోత్సహిస్తూ వివిధ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తూ విద్యార్థుల ప్రతిభ ను వెలుగులోకి తీసుకొని రావడం లో సంస్థ కీలకపాత్రపోషిస్తున్నట్లుతెలిపారు. ఈకార్యక్రమంలో అక్షర కౌముది సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా తులసి వెంకట రమణా చార్యులు సంస్థ ప్రధాన కార్యదర్శి మూర్తి శ్రీదేవి కోశాధికారి బచ్చల మాధవి , సంస్థ సభ్యులు సూర్యకుమారి , పావని, శ్రీహరి, రామచంద్రుడు ,అరుణ , శ్రీనివాస్ , రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# గంజాయి రవాణా, విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**26 గ్రాముల గంజాయి స్వాధీనం**
**మత్తు పదార్థాల విక్రయానికి పాల్పడిన సేవించినా చట్టపరంగా కఠిన చర్యలు**
**సిద్ధిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్**




**సిద్దిపేట, ఫిబ్రవరి12 (నినాదం):** సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలో గంజాయి వి ని యో గా న్ని రవాణాను పూర్తిగా అరికట్టే చర్యల్లో భాగంగా సిద్దిపేట టూ టౌన్ పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. గురువారం ఉదయం టూ టౌన్ పోలీసులు కెసిఆర్ నగర్, పరిసర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, గుండ్ల చెరువు సమీపంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద గంజాయి లభ్యమైంది. గంజాయి విక్రయిస్తున్న సిద్దిపేటకు చెందిన కోడూరు సురేష్ (27)ఆగుళ్ళ ఎల్లేష్ (23) నిందితులను ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద 26 గ్రాముల గంజాయి, 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు అనంతరం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయానికి పాల్పడినా లేదా సేవించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, యువత ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని హెచ్చరించారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 13 ఫిబ్రవరి 2026


## విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

**- ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉండాలే**

**- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చడం వంటి చర్యలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. గెలిచిన అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉండా లని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లెక్కింపు కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక బందోబస్తు, క్యూ.ఆర్.టి టీములు, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీములు, స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలు చేయరాదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపించడం జరుగతుందన్నారు. ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడుతూ ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరించాలని ఆయన చేశారు.

## కోటగుళ్లను సందర్శించిన ఎస్పీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మహాశివరాత్రి సందర్భంగా గణపూర్ మండలం లోని కోటగుళ్లను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సందర్శించారు. రానున్న మహాశివరాత్రి పర్వది నాన్ని పురస్కరించుకుని గణపూర్ మండలంలోని ప్రసిద్ధ కోటగుళ్లను సందర్శించిన ఆయన ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవుడి ఆశీస్సులు పొందారు. మహాశివరాత్రి వేడుకల సందర్భంగా ఆలయం వద్ద చేపట్టాల్సిన భద్రతా ఏర్పా ట్లుపై పోలీసు అధికారు లతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌ కర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్

**-మర్యాదపూర్వకంగా కలిసి, స్వాగతం పలికిన సంస్థ డైరెక్టర్లు**



**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 12(నినాదం):** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నూతంగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. సింగరేణి భవన్ కు విచ్చేసిన ఆయనకు సంస్థ జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్, మార్కెటింగ్) తాడబోయిన శ్రీనివాస్ బొకే అందజేసి సాధరంగా స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ కార్యాలయంలో అధికారిక బాధ్యతలను చేపట్టారు. సంస్థ డైరెక్టర్లు డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్ అండ్ ఫైనాన్స్) గౌతం పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్)బి.వెంకన్నలు చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు సింగరేణి సంస్థ పైన సంక్షిప్తంగా వివరించారు. కాగా..డాక్టర్ శ్రీ జ్యోతి బుద్ధ ప్రకాష్ 2002 బ్యాచ్ కి చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ఇప్పటివరకు ఆయన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యదర్శిగా పని చేశారు. గతంలో రాష్ట్ర ప్రణాళికా శాఖ కార్యదర్శిగా విశిష్ట సేవలు అందించారు. అంతకుముందు సింగరేణి బొగ్గు గనులు విస్తరించి ఉన్న ప్రాంతాల్లో సైతం వివిధ హోదాల్లో పని చేశారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ గా, భద్రాచలం ఐటిడిఏ పీఓగా సైతం బాధ్యతలు నిర్వహించారు. సీనియర్ అధికారిగా పేరున్న డాక్టర్ శ్రీ జ్యోతి బుద్ధ ప్రకాష్ సింగరేణి సంస్థ చైర్మన్ గా బాధ్యతలను స్వీకరించడం పై సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది.

## కౌంటింగ్ సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు




**చెన్నూరు ఫిబ్రవరి 12(నినాదం):** చెన్నూరు మున్సిపాలిటీలో 18 వార్డులకు ఎన్నికలు జరిగాయి కౌంటింగ్ కు చెన్నూర్ లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పూర్తి ఏర్పాట్లు చేసిన అధికారులు నలుగురు సీఐ లు, 8మంది ఎస్సైలు సుమారుగా 100 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు నడుమ కౌంటింగ్ ప్రక్రియ జరుగుతుందని అధికారులు వెల్లడించారు అనంతరం జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రానికి సుమారు 100 మీటర్ల వెలుపల జనాలు ఉండాలని సూచించారు 144 సెక్షన్ అమలులో ఉన్నందున జనాలు గుమి కూడడం కానీ అల్లర్లు సృష్టించడం కానీ మరి ఇతర అవాంఛనీయ ఘటనలకు దారి తీసే కార్యక్రమాలు చేపట్ట రాదని హెచ్చరించారు గెలిచిన అభ్యర్థులు ర్యాలీలు తీయడం కానీ టపాసులు పేల్చడం కానీ డీజేలు పెట్టడం లాంటివి నిషేధించడం జరిగిందని తెలిపారు 16వ తారీకు వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నిబంధనలకు విరుద్ధంగా చేపడితే చట్టపరమైన చర్యలుతీసుకోబడతాయని అన్నారు ఎవరు కూడా శాంతిభద్రతలకు విఘాతం కాకుండా ప్రజలు సహకరించాలని తెలిపారు....

## కార్మికుల సమ్మెకు మద్దతుగా భారీ ర్యాలీ..



**కోదాడ, ఫిబ్రవరి 12(నినాదం):** అఖిల భారత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెకు మద్దతుగా అనంతగిరి మండలం నుంచి కార్మిక సంఘం నాయకులు భారీ ర్యాలీ చేపట్టారు. సమ్మెకు సంఘీభావం తెలుపుతూ నినాదాలు చేస్తూ కోదాడలో నిర్వహించిన సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి సురేష్, మండల అధ్యక్షులు హనుమంతు తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**-మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భూమి పూజ**







**నిర్మల్ ప్రతినిధి,(ముథోల్) ఫిబ్రవరి12.( నినాదం):** ముథోల్ మండలంలోని 1కోటి 37 లక్షల నిధులతో పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ముథోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ గురువారం భూమి పూజ నిర్వహించారు. మండలంలోని రామ్‌టెక్ గ్రామంలో వీవో బిల్డింగ్, సీసీ రోడ్డు నిర్మాణానికి, మచ్కల్ గ్రామంలో వీవో బిల్డింగ్, సీసీ రోడ్డు నిర్మాణానికి, ముద్గల్ గ్రామంలో వీవో బిల్డింగ్, సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. అలాగే సరస్వతి నగర్ గ్రామంలో అంగన్‌వాడి భవనం, సీసీ రోడ్డు నిర్మాణానికి, బోరేగాం గ్రామంలో వీవో బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా చింతకుంట గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి, చింతకుంట తండాలో అంగన్‌వాడి భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో వీవో భవన నిర్మాణానికి కూడా భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ అభివృద్ధి పనులతో గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడి ప్రజలకు ఉపయోగం చేకూరుతుందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఎంపీడీవో లవ కుమార్, ఎంపీ ఓ చంద్రశేఖర్, సర్పంచ్ బొమ్మోళ్ల గంగాధర్, కల్లెడ కిష్టయ్య, సర్వేష్, ఆత్మ స్వరూప్, అనురాధ గణపతి, లక్ష్మీ గంగాధర్, లక్ష్మీ నర్సాగౌడ్, పట్టేపురం మోహన్ రెడ్డి, తోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల మహా ప్రదర్శనకు టీయూడబ్ల్యూజే మద్దతు

**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 12.( నినాదం):** దేశంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం జరిగిన దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా, హైదరాబాద్ లో కార్మిక సంఘాలు నిర్వహించిన మహా ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఙఖఔజీ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఆర్టీసి కల్యాణ మండపం నుండి ఇందిరా పార్కు వరకు కొనసాగిన ప్రదర్శనలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ కార్మిక సంఘాలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూల విధానాలను అనుసరిస్తూ, కార్మిక, కర్షక వర్గాలకు తీరని ద్రోహం తలపెట్టడం విచారకరమన్నారు. మోడీ సర్కారు తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29 చట్టాల్లో రెండు వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలు రద్దయ్యాయని, ఇది జర్నలిస్టులకు తీరని ద్రోహం చేయడమేనని విరాహత్ ఆందోళన వ్యక్తం చేసారు. ఇవ్వాళ జరిగిన మహా ప్రదర్శనలో 20 ప్రధాన కార్మిక సంఘాలకు చెందిన వేలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

## గెలుపు ఎవరిదో..

### నేడు తేలనున్న భవితవ్యం




మంచిర్యాల, ఫిబ్రవరి 12(నినాదం): ఎన్నికల సంగ్రామంలో విజయం ఎవరిని వరిస్తుందో కొద్ది గంటల్లో తేలనుంది. 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 132 మంది కౌంటింగ్ సహాయకులు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 19 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 37 మంది కౌంటింగ్ సహాయకులు, చెన్నూరు మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 10 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 20 మంది కౌంటింగ్ సహాయకులు,, క్యాతనపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 48 మంది కౌంటింగ్ సహాయకులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 9 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ సహాయకులను రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ బెల్లంపల్లి మున్సిపాలిటీకి సంబంధించి 34 వార్డులకు గాను 17 టేబుల్స్ ఏర్పాటు చేసి 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, చెన్నూరు మున్సిపాలిటీకి సంబంధించి 18 వార్డులకు గాను 9 టేబుల్స్ ఏర్పాటు చేసి, 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి సంబంధించి 15 వార్డులకు గాను 8 టేబుల్స్ ఏర్పాటు చేసి 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, క్యాతనపల్లి మున్సిపాలిటీకి సంబంధించి 22 వార్డులకు గాను 22 టేబుల్స్ ఏర్పాటు చేసి రౌండ్ కి 1 వేయి ఓట్ల చొప్పున 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, మంచిర్యాల నగరపాలక సంస్థకు సంబంధించి 60 వార్డులకు గాను 60 టేబుల్స్ ఏర్పాటు చేసి రౌండ్ కి 1 వేయి ఓట్ల చొప్పున లెక్కించడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## లోపాయికారీ ఒప్పందాలతో బీఆర్ఎస్‌ను దెబ్బతీయలేరు



**కాగజ్‌నగర్ ఫిబ్రవరి 12 (నినాదం ):** అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీజేపీ పార్టీలు కలిసి బీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు అపవిత్ర పొత్తు పెట్టుకున్నాయని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సంచలన ఆరోపణలు చేశారు. గురువారం తన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును అడ్డుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్నాయని కోనప్ప విమర్శించారు. ఒకరికొకరు సహకరించుకుంటూ ప్రచారం చేస్తున్నారని, ప్రజలను గందరగోళానికి గురిచేయడమే వారి ప్రధాన ఉద్దేశమని ఆయన మండిపడ్డారు. రాజకీయ సిద్ధాంతాలను పక్కనపెట్టి కేవలం బీఆర్ఎస్‌ను దెబ్బతీయడానికే ఈ కుమ్మక్కు రాజకీయాలకు తెరలేపారని ఆరోపించారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా,ఎన్ని లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్నా మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకునేది మాత్రం బీఆర్ఎస్ పార్టీయేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలు తమ వెంటే ఉన్నారని, కాగజ్‌నగర్ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఓటర్లు నమ్ముతున్నారని పేర్కొన్నారు. అభ్యర్థులందరూ ఐక్యంగా ఉండి, విపక్షాల కుతంత్రాలను తిప్పికొట్టి విజయకేతనం ఎగురవేస్తామని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, మున్సిపల్ అభ్యర్థులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి




**మునుగోడు, ఫిబ్రవరి 12 (నినాదం):** కేంద్ర ప్రభుత్వం నవంబర్ 21, 2025 నుండి అమలు చేసిన నాలుగు కొత్త లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ కోడ్ లు కార్మిక సంఘాలాకు వ్యతిరేకమని, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, పి ఈ, ఈ ఎస్ ఐ గ్రాట్యూటీ మరియు చట్టపరమైన హక్కులను హరిస్తాయని, పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా కార్మికులకు నష్టం జరుగుతుందని డిమాండ్ చేస్తూ, మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారీ ర్యాలీ తో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్మిక సంఘాలు మాట్లాడుతూ, కార్మికుల పనిగంటలు 8 గంటల నుండి 12 గంటల వరకు పెంచడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వ రంగ స్థలాలను పెట్టుబడిదారులకు దారధతం చేస్తూ, కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తుందని విమర్శించారు. కార్మికుల హక్కులైన 29 చట్టాలను నిలుపుదల చేసి నాలుగు లేబర్ కోడ్ లను పార్లమెంట్లు ఆమోదంకు పెట్టారని పేర్కొన్నారు. నల్ల చట్టాల అమలుతో కార్మికుల సమ్మె, హక్కు, సామాజిక భద్రత, ఇతర హక్కులు సంక్షేమ పథకాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని దినాలకు బదులు 12 గంటలు పనిచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, కార్మికులంతా ముక్తకంఠంతో ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న ఈ చట్టాల కొనసాగింపుకు ఉద్యమించాలన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దుద్దిల్ల శీను బాబు



**మహాదేవపూర్ ఫిబ్రవరి 12, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు సలాం ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, స్థానిక సర్పంచ్ హసీనాబాను, ఉప సర్పంచ్ శ్రీజ, మైనార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి, తో పాటు వార్డ్ మెంబర్లు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. చ

## గిరిజన బాలుర సంక్షేమ వసతి గృహం సందర్శించిన ప్రజాప్రతినిధులు..



అనంతగిరి, ఫిబ్రవరి 12( నినాదం): అనంతగిరి మండల కేంద్రంలో ఉన్న గిరిజన బాలుర సంక్షేమ వసతి గృహాన్ని గురువారం గ్రామ సర్పంచ్ నకిరికంటి వీరభద్రమ్మ ఎల్లయ్య, ఉపసర్పంచ్ గవిని రామకృష్ణ, వార్డు సభ్యుడు వేణు కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. భోజన వసతి, తాగునీరు, పడక గదులు, పరిశుభ్రత తదితర అంశాలపై వార్డెన్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలను కూడా తెలుసుకుని, అవసరమైన సదుపాయాలు మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలని ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు.

## ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** భూపాలపల్లి మున్సిపాలిటీ కి నిర్వహించబడిన ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారిరాహుల్ శర్మ తెలిపారు. ఓట్ల లెక్కింపును పారదర్శకంగా, సజావుగానిర్వహించేందుకు డా బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలోని మిని ఫంక్షన్‌హాలులో మొత్తం 10 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతిటేబుల్‌కు ఒకరేసి 10 మంది రిటర్నింగ్ అధికారులు నియమించినట్లు తెలిపారు. అదనంగా కౌంటింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు 12 మందిటేబుల్ సూపర్‌వైజర్లు, 20 మంది అసిస్టెంట్లు, అలాగే ఇతర సహాయక సిబ్బంది40 మందిని నియమించినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపును మొత్తం 3 రౌండ్లలోపటిష్ట పర్యవేక్షణ, వీడియో గ్రఫి మధ్య నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రౌండ్ అనంతరం ఫలితాలను స్పష్టంగా ప్రకటించేందుకు ప్రత్యేక చర్యలుతీసుకున్నట్లు తెలిపారు.